ప్రభుత్వ భూమలల్లో వెలసిన నిర్మాణాలు

జాగా కనిపిస్తే.. పాగా

- రాత్రికి రాత్రే నిర్మాణాలు
- నిజాంపేట్‌లో ఎకరం ప్రభుత్వ భూమి స్వాహా
- అధికారుల కనుసన్నల్లోనే అవినీతి పర్వం
- అలసత్వం వహిస్తన్న అధికారులు

దుండిగల్, డిసెంబర్ 27: బాచుపల్లి మండలం నిజాంపేట్‌లో కోట్లాది రూపాయల విలువైన ప్రభుత్వ భూములు కబ్జాకు గురవుతున్నాయి. గత పక్షం రోజులుగా అక్రమార్కులు రాత్రింబవళ్లు నిర్మాణాలు చేపడుతున్నారు. నిజాంపేట్ నడిబొడ్డున ఎకరం పై చిలుకు ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం అవుతుంటే కాపాడాల్సిన రెవెన్యూ అధికారులు తమకేమి పట్టనట్లు వ్యవహరిస్తుండటం అనుమానాలకు తావిస్తోందంటున్నారు స్థానికులు. రెవెన్యూ, మున్సిపల్ సిబ్బంది కనుసన్నల్లోనే నిర్మాణాలు కొనసాగుతున్నాయని, ప్రభుత్వ భూములను కాపాడాలని అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదంటూ వాపోతున్నారు.

నిజాంపేట్‌లోని సర్వేనంబర్ 95,96,98లోని ఎకరం పైచిలుకు ప్రభుత్వభూమి ఉంది. ఓ వైపు గ్రీన్‌హిల్స్ కాలనీ, మరో వైపు మధురానగర్ ఉండగా ఇంకోవైపు కాలనీ ఉంది. మధ్యలో ఖాళీగా ఉన్న సదరు స్థలంపై స్థానికంగా ఉండే ఓ బిల్డర్ కన్ను పడింది. ఇప్పటికే కార్పొరేషన్ స్థాయి నేతను ప్రసన్నం చేసుకున్న ఆయన సదరు నాయకుడి సూచన మేరకు అదను కోసం ఎదురుచూస్తున్నాడు. ఈ క్రమంలో గత పక్షంరోజులుగా వరుసగా రెండు, మూడు రోజులు సెలవు దినాలు వస్తున్న రోజులను చూసుకుని ఎంచక్కా నిర్మాణాలు కొనసాగిస్తున్నారు. ఇలా ఇప్పటివరకు పలు ఇండ్లను నిర్మించాడు. రాత్రికి రాత్రే నిర్మాణాలను పూర్తిచేయడం, తెల్లారేసరికి అందులో కుటుంబాలను దింపడం ఈయన స్టైల్. ఇందుకు కొందరు రెవెన్యూ సిబ్బంది, అధికారుల సహకారం ఉన్నట్లు తెలుస్తుంది.

అక్రమ నిర్మాణాలను తొలగిస్తాం

నిజాంపేట్‌లోని సర్వేనంబర్ 95,96,98 ప్రభుత్వ భూముల్లో జరుగుతున్న కబ్జాలు తన దృష్టికి రాలేదని.. సదరు నిర్మాణాలను పరిశీలించి కూల్చివేస్తామన్నారు.

– పూల్‌సింగ్, బాచుపల్లి తాసీల్దార్

భరత్‌నగర్‌లోని శ్రీసాయి అయ్యప్ప దేవాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన అయ్యప్ప మండల పూజల్లో స్థానిక కార్పొరేటర్ పండాల సతీశ్‌గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. – మూసాపేట, డిసెంబర్ 27

బాలనగర్ డివిజన్ ముదిరాజ్ సంఘం నూతన కార్యవర్గం

మూసాపేట, డిసెంబర్ 27: బాలనగర్ డివిజన్ ముదిరాజ్ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. ముదిరాజ్ సంఘం డివిజన్ నూతన అధ్యక్షుడిగా ఆకుల నరేందర్ ముదిరాజ్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బలింగ్ రాము ముదిరాజ్, ప్రధాన కార్యదర్శిగా పి.రాజు ముదిరాజ్, కోశాధికారిగా విజేందర్‌కుమార్ ముదిరాజ్, మహిళా విభాగం అధ్యక్షురాలిగా కళకుంట్ల స్వాతి ముదిరాజ్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గుట్ట తులసి, ప్రధాన కార్యదర్శిగా మునగాల సోని ఎన్నికయ్యారు.

మన్మోహన్‌సింగ్ సేవలు మరువలేనివి

కేపీహెచ్‌బీ కాలనీ, డిసెంబర్ 27: దేశ ప్రధానిగా.. ఆర్థిక వేత్తగా మన్మోహన్‌సింగ్ దేశానికి అందించిన సేవలు మరువలేనివని కాంగ్రెస్ పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గం మాజీ అధ్యక్షుడు శేరి సతీశ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం కేపీహెచ్‌బీ కాలనీలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు బి.సంజీవరావు, లక్ష్మీనారాయణ, రేష్మ, రాజుముదిరాజ్, శ్రీధర్‌చారి, బాబురావు, రామకృష్ణారెడ్డి, సూరిబాబు, దుర్గా తదితరులు ఉన్నారు.

జేఎన్‌టీయూహెచ్‌లో మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జేఏసీ విద్యార్థి సంఘం నేతలు

- జేఎన్‌టీయూహెచ్ వర్సిటీ జేఏసీ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్‌కు నివాళులర్పించిన జేఏసీ చైర్మన్ భిక్షపతి, కె.దిలీప్, సుకుమార్‌రెడ్డి, శ్రావణ్, నయాన్, శ్రీకాంత్, అభిరామ్, వేణు, సేదా, ప్రణయ్, హర్ష, సాయితేజ, లోకేశ్వర్, నర్సింహ, విక్రాంత్, సాత్విక్, సిద్ధార్థ, సుభాషి పాల్గొన్నారు.
- మూసాపేటలో మన్మోహన్‌సింగ్‌కు నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నేతలు చూన్ను పాషా, సంతోష్, వినయ్, స్వరూప, సచిన్, మహేశ్, శ్రీకాంత్ ఉన్నారు.
- జనసేనా కార్యాలయంలో మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కూకట్‌పల్లి జనసేనా ఇన్‌చార్జి ముమ్మారెడ్డి ప్రేమ్‌కుమార్, నేతలు ఉన్నారు.
- జీడిమెట్ల: కార్మిక నాయకుడు చింతల నాగరాజు నివాసంలోని మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్ర పటానికి శ్రద్ధాంజలి ఘటించిన శ్రీనివాస్, దేవేందర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.
- కుత్బుల్లాపూర్/దుండిగల్: మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ తన నివాసంలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రపటానికి నివాళులర్పించగా, కొంపల్లి అధ్యక్షుడు బైరి ప్రశాంత్‌గౌడ్, సీనియర్ నేత జెమ్మిదేవేందర్ కొంపల్లి మున్సిపాలిటీ వద్ద ఆయన చిత్రపటానికి పూలదండలు వేసి నివాళులర్పించారు.
- జగద్గిరిగుట్ట: జగద్గిరిగుట్ట సీపీఐ కార్యాలయంలో మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి నివాళులర్పించారు. నియోజకవర్గ కార్యదర్శి ఉమామహేశ్, హరి నాథ్, దుర్గయ్య, అరవింద్, శివ రామస్వామి పాల్గొన్నారు. లాస్ట్ బస్‌స్టాప్‌లో జరిగిన నివాళిలో సీపీఐ సీనియర్‌నేత ఏసురత్నం, కాంగ్రెస్ నేతలు నరేందర్‌రెడ్డి, భరత్‌గౌడ్ పాల్గొన్నారు. అలాగే మఖ్దూం నగర్‌లో మాజీ కౌన్సిలర్ వరమ్మ, ఐఎన్‌టీయూసీ నాయకులు ఐలయ్య, జనార్దన్ తదితరులు మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి నివాళుర్పించారు.
- మియాపూర్: మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్ర పటానికి నివాళులర్పించిన ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్ గౌడ్, తదితరులు.

వ్యక్తి అదృశ్యం

ఈప్పడి చిన్న (ఫైల్)

మూసాపేట, డిసెంబర్ 27: వ్యక్తి అదృశ్యమైన ఘటన కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వికారాబాద్‌కు చెందిన ఈప్పడి చిన్న(35) కూకట్‌పల్లి భగ్యనగర్‌కాలనీలోని బంధువుల ఇంటికి వచ్చాడు. ఈనెల 24న ఇంటి నుంచి బయటకు వెళ్లి ఇంటికి రాలేదు. దీంతో బంధువుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

బయటకు వెళ్లిన గృహిణి..

కుత్బుల్లాపూర్, డిసెంబర్ 27: ఇంట్లో నుంచి బయటకు వెళ్లిన మహిళ అదృశ్యమైన ఘటన పేట్‌బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. దూలపల్లి ప్రశాంత్‌నగర్ ప్రాంతానికి చెందిన సునీతాదేవి(23) ఈనెల 21న ఎవరికి చెప్పకుండా బయటకు వెళ్లి తిరిగి రాలేదు. దీంతో బాధితురాలి కుటుంబ సభ్యుల పలు చోట్ల వెతికినా ఆచూకీ లభించకపోవడంతో.. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ప్రతిభకు వైకల్యం అడ్డుకాదు

ఎంఎల్ ఆర్ఐటీ కళాశాల మైదానంలో ఐసీసీఎల్ ఐఎఫ్, ఎంఎల్ ఆర్ఐటీ హెచ్ఏపీ క్రికెట్ కప్-2024 నిర్వహణ

విజేత జట్టుకు బహుమతులు అందజేస్తున్న మర్రి లక్ష్మణ్‌రెడ్డి

దుండిగల్, డిసెంబర్ 27: ప్రతిభకు శారీరక వైకల్యం అడ్డుకాదని ఎంఎల్ఆర్ విద్యా సంస్థల అధినేత, వెటరన్ అథ్లెట్ మర్రి లక్ష్మణ్‌రెడ్డి అన్నారు. దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని శుక్రవారం మర్రి లక్ష్మణ్‌రెడ్డి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల(ఎంఎల్ఆర్ఐటీ)లోని క్రికెట్ గ్రౌండ్‌లో శుక్రవారం శారీరక వైకల్యం ఉన్న మహిళా క్రికెట్ క్రీడాకారుల కోసం ఐసీసీఎల్ ఐఎఫ్, ఎంఎల్ఆర్ ఐటీ హెచ్ఏపీ(హ్యాపీనెస్ బిలాంగ్స్ టూ ఆల్) క్రికెట్ కప్-2024 పేరిట క్రికెట్ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మర్రి లక్ష్మణ్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడల్లో రాణించాలనే పట్టుదల ఉండాలే కాని వైకల్యం ఎప్పుడు అడ్డు రాదన్నారు. క్రీడా స్ఫూర్తితో పోటీలో పాల్గొనడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అనంతరం విజేత, రన్నర్ జట్ల సభ్యులందరికీ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సెయింట్ మార్టిన్స్ విద్యాసంస్థల డైరెక్టర్లు చంద్రశేఖర్, సంతోష్, ఎంఎల్ఆర్ టీఐ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, ప్రవీణ్ కుమార్, రామ కట్టెల తదితరులు పాల్గొన్నారు. పోటీలో పాల్గొన్న క్రీడాకారులను మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఒక ప్రకటనలో అభినందించారు.

జేబీ రాజుకు జనబాంధవ పురస్కారం

డాక్టర్ జేబీ రాజుకు పురస్కారాన్ని అందజేస్తున్న పలు సంస్థల ప్రముఖులు

రవీంద్రభారతి, డిసెంబర్ 27 తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ శ్రుతిలయ ఫౌండేషన్, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీస్ అర్గనైజేషన్ అభినందనలతో ప్రముఖ అంబేద్కర్‌వాది డాక్టర్ జేబీ రాజు అమృతోత్సవం రవీంద్రభారతిలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మాజీ మంత్రి జే గీతారెడ్డి, ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, పలువురు దళిత నేతలు విచ్చేసి డాక్టర్ జేబీ రాజుకు జనబాంధవ పురస్కారంతో జేబీ రాజు దంపతులను సత్కరించారు. ఈ సందర్భంగా గీతారెడ్డి మాట్లాడుతూ.. దళితుల అభ్యున్నతి కోసం జేబీ రాజు పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. సభకు ముందు శ్రుతిలయ ఆర్ట్స్ ప్రధాన కార్యదర్శి నవరస గాయని ఆమని బృందంచే సినీసుస్వరాల కార్యక్రమాన్ని నిర్వహించి వీక్షకులను మంత్రముగ్ధులను చేశారు.

బాపూఘాట్‌లో గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందించిన సర్పంచులు

గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందిస్తున్న సర్పంచుల సంఘం కమిటీ నాయకులు

మెహిదీపట్నం, డిసెంబర్ 27 : తెలంగాణ అంతటా మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులు ప్రభుత్వం వెంటనే చెల్లించాలని కోరుతూ శుక్రవారం కార్వాన్ నియోజకవర్గం లంగర్‌హౌస్‌లో ఉన్న బాపూఘాట్‌లో గాంధీ విగ్రహానికి తెలంగాణ సర్పంచు సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు నుర్వి యాదయ్యగౌడ్ మాట్లాడుతూ.. గ్రామాల్లో అభివృద్ధి పనులు చేసిన పెండింగ్ బిల్లులను ఇవ్వకుండా ప్రభుత్వం ఇబ్బందులకు గురి చేస్తుందని వాపోయారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే బిల్లులను ఇప్పిస్తామని చెప్పి, సంవత్సరం గడిచినా ఆ మాటే మ ఆట్లాడం లేదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పెండింగ్ బిల్లులు చెల్లించాలని అన్నారు.

కేంద్ర మంత్రి అమిత్‌షాను బర్తరఫ్ చేయాలి

నిరసన కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, నాయకులు

చిక్కడపల్లి, డిసెంబర్ 27: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను అవమాన పరిచిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడగు భాస్కర్ డిమాండ్ చేశారు. భారత పార్లమెంట్‌లో 75వ రాజ్యాంగ దినం సందర్భంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యాలు చేసిన అమిత్‌షాను బర్తరఫ్ చేయాలని సీఐటీయూ నగర కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్టీసీ క్రాస్ రోడ్స్ వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ భారత పార్లమెంట్ సాక్షిగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను అవమానించారని మండిపడ్డారు. అమిత్ షా మాటల్లో అహంకారంతోపాటు మనువాద దృక్కోణం దాగి ఉందని ఆయన ఆరోపించారు. అమిత్ షా వాఖ్యలను ప్రధాని నరేంద్ర మోదీ ఖండించక పోగా సమర్థించే ప్రయత్నం చేయడం దుర్మార్గమని అన్నారు. అమిత్‌షాను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు నాయకులు కూరపాటి రమేశ్, సోమన్న, కుమారస్వామి, కుమారస్వామి, మల్లేశ్, మోహన్, రాములు, సత్యనారాయణ, మహేందర్, మల్లయ్య, జగదీశ్వరచారి, తదితరులు పాల్గొన్నారు.

చైన్ స్నాచర్ అరెస్టు

మల్కాజిగిరి, డిసెంబర్ 27: చైన్ స్నాచర్‌ను మల్కాజిగిరి పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, డీఐ శ్రీశైలం కథనం ప్రకారం.. హర్యానాకు చెందిన సలీమ్, అస్లూప్ సుల్తాన్, షాహిద్ ముగ్గురూ స్నేహితులు. ఈనెల 6న ఉదయం వారు ప్రశాంత్‌నగర్ రైల్వే క్వార్టర్స్ వద్ద వాకింగ్ చేస్తున్న మహిళ మెడలోని బంగారు గొలుసును లాక్కుని పరారయ్యారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని శుక్రవారం సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న సలీమ్‌ను అదుపులోకి తీసుకుని తమదైన శైలిలో విచారించారు. చైన్ స్నాచింగ్ చేసినట్లు ఒప్పుకున్నాడు. అతడి వద్ద సగం బంగారు గొలుసుతోపాటు పల్సర్ బైక్, సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించారు. మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నారు. చైన్ స్నాచర్స్ పట్ల మహిళలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

విద్యార్థుల స్కాలర్‌షిప్ రూ.20 వేలకు పెంచాలి

మాట్లాడుతున్న బీసీ జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం

కాచిగూడ, డిసెంబర్ 27: మారుతున్న కాలానికి అనుగుణం గా ప్రభుత్వం విద్యార్థుల స్కాలర్‌షిప్‌లను రూ.20 వేల కు పెంచాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షు డు గుజ్జ స త్యం డి మాండ్ చేశా రు. శుక్రవారం కాచిగూడలో ఏర్పాటు చేసిన సమావేశంలో తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు వేముల రామకృష్ణతో కలిసి గుజ్జ సత్యం మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల రూ.4,500 కోట్ల ఫీజుల బకాయిలను వెంటనే విడుదల చేయాలని, స్కాలర్‌షిఫ్‌లను రూ.20 వేలకు పెంచాలని సీఎం రేవంత్‌రెడ్డికి సూచించారు. రాష్ట్రంలో 16 లక్షల మంది బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఈబీసీ, మైనార్టీ విద్యార్థులకు కొన్నేండ్లుగా ఫీజులు చెల్లించడంలేదని అన్నారు. రాష్ట్రంలో 16 లక్ష ల మంది ఫీజులు కట్టలేక, విద్యకు దూరమవుతున్నారని అన్నారు. విద్యార్థుల సమస్యలు పరిష్కరించకుంటే జనవరి 3న చలో కలెక్టరేట్ల ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.

పారా ఒలింపిక్స్‌లో కాంస్య పతక సాధనకు సహకరించిన అందరికీ కృతజ్ఞతలు

- తెలంగాణ అథ్లెట్ జీవాంజీ దీప్తి

పుల్లెల గోపీచంద్ అకాడమీలో సిబ్బందితో అథ్లెట్ జివాంజీ దీప్తి

నేరేడ్‌మెట్, డిసెంబర్ 27 : పారా ఒలింపిక్స్‌లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి కాంస్య పతకం సాధించడానికి సహకరించిన అందరికీ తెలంగాణ అథ్లెట్ జీవాంజీ దీప్తి కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం గచ్చిబౌలిలోని సాయిగోపిచంద్ బ్యాడ్మింటన్ అకాడమీలో ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో దీప్తి జివాంజి మాట్లాడారు. పుల్లెల గోపిచంద్ అకాడమీలో శిక్షణ అందిస్తున్న అసిస్టెంట్ కొచ్, ఫిజియో, మసాజ్, క్యాటరింగ్, అకాడమీ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం భారత్ బ్యాడ్మింటన్ చీఫ్ కోచ్ పుల్లెల గోపిచంద్ మాట్లాడుతూ దీప్తి మరిన్ని విజయాలు సాధించేందుకు ప్రోత్సహిస్తామన్నారు. జూనియర్ అథ్లెటిక్స్ చీఫ్ కోచ్ నాగపురి రమేశ్, మేడ్చల్ మల్కాజిగిరి బ్యాడ్మింటన్ అసోసియేషన్ సెక్రటరీ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం కప్ రాష్ట్ర స్థాయి పోటీలు ప్రారంభం

శామీర్‌పేట, డిసెంబర్ 27 : 2028 ఒలింపిక్స్ లక్ష్యంగా క్రీడాకారులు ముందుకు సాగాలని తెలంగాణ రాష్ట్ర క్రీడా పాఠశాల ఓఎస్‌డీ సుధాకర్ అన్నారు. రాష్ట్ర క్రీడా పాఠశాల(టీఎస్ఎస్ఎస్)లో సబ్ జూనియర్, జూనియర్, సీనియర్ విభాగాల్లో సీఎం కప్-2024 రాష్ట్ర స్థాయి పోటీలను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒలింపిక్స్ లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడా రంగాన్ని, క్రీడాకారులను ప్రోత్సహిస్తుందన్నారు. జనవరి 2వ తేది వరకు జరిగే పోటీల్లో 33 జిల్లాల నుంచి క్రీడాకారులు పాల్గొంటారని వివరించారు. కార్యక్రమంలో టీఎస్ఎస్ఎస్ స్పోర్ట్స్ అఫీసర్ రనత్‌బోస్, ప్రిన్సిపాల్ ప్రకాశ్, కోచ్‌లు, క్రీడాకారులు పాల్గొన్నారు.

శ్రీరామ పట్టాభిషేక పుస్తకావిష్కరణ

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న రచయితలు, ఆలయ కమిటీ సభ్యులు

మేడ్చల్ కలెక్టరేట్, డిసెంబర్ 27 : దమ్మాయిగూడ మున్సిపాలిటీ ప్రజాసాయిగార్డెన్‌లోని త్రిమూర్తాత్మక రామాలయంలో ఆలయ ప్రాముఖ్యతను తెలుపుతూ రాసిన 'తలచిన రామునే తలచెద నేను' అనే పట్టాభిషేక పుస్తకాన్ని శుక్రవారం ఆవిష్కరించారు. అదే విధంగా సినీ దర్శకుడు బాపు ప్రియశిష్యుడు కడలి సురేశ్ చిత్రికరించిన శ్రీ రామపట్టాభిషేక సంపూర్ణ ప్రత్యేక దృశ్యాన్ని సైతం ఆవిష్కరించారు. కార్యక్రమంలో పుస్తక రచయితలు ముళ్లపూడి శ్రీదేవి, బ్నిం, సినీ దర్శకులు వర ముళ్లపూడి, ముళ్లపూడి ప్రసాద్, ఆలయ కమిటీ సభ్యులు సదానందం, మాధవరెడ్డి, రామచంద్రరావు, తదితరులు పాల్గొన్నారు.